తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
24 ఫిబ్రవరి 2026
పేజీలు : 8

## పునరావాస కేంద్రాలా..?
# ఏటీడీవో కార్యాలయాలా?

○పరిమితికి మించి సిబ్బంది
○అబాసుపాలవుతున్న గిరిజన అభివృద్ధి శాఖ

**ఖమ్మం, (జనంసాక్షి ):** ఖమ్మం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ పరిధిలో పాలన అస్తవ్యస్తంగా తయారైంది. ఏటీడీవో కార్యాలయాలు పునరావాస కేంద్రాలుగా తయారయ్యా యనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయంలో ఉండాల్సిన సిబ్బంది కంటే ఎక్కువ మంది సిబ్బంది విధులు నిర్వర్తించడం ఆ శాఖ విమర్శల పాల వ్వడానికి కారణం అవుతోంది. అనా రోగ్య కాంణాలు, ఏదైనా తప్పుచేసిన ఉద్యోగులను ఏటీడీవో కార్యాలయా లకు పంపించడం పరిపాటిగా మారింది.



**కారణం ఏదైనా డిప్యూటేషన్ ఏటీడీవో కార్యాలయానికే..!**

గిరిజన అభివృద్ధి శాఖ పరిధిలో జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలు, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు మొత్తం కలిపి 30 ఉన్నాయి. వీటిని ఖమ్మం, వైరా డివిజన్లుగా విభజిస్తూ ఏటిడిఓ పోస్టులు కేటాయించారు. వీటిని సమన్వయం చేస్తూ పారదర్శక పాలన అందించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యార్థుల సంక్షేమం, వసతి కల్పించేందుకు నిత్యం పర్యవేక్షణ చేయడం ఏటీడీవోల ప్రధాన విధి. వీరిని సమన్వయం చేస్తూ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయం పని చేస్తుంది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఖమ్మం, వైరా ఏటీడీవో కార్యాలయాల్లో సిబ్బంది లెక్కకు మించి ఉండటం ఇక్కడ పాలనలోని నిర్లక్ష్యాన్ని, లోటుపాట్లను ఎత్తిచూపు తోంది. సాధారణంగా గతంలో ఏటీడీవో కార్యాలయంలో ఏటీడీఓ తో పాటు ఒక జూనియర్ అసిస్టెంట్, ఒక నాలుగో తరగతి సిబ్బంది ఉండేవారు. ఈ కార్యాలయాలతో కేవలం గిరిజన అభివృద్ధి శాఖ పరిధిలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల పర్యవేక్షణ ముడిపడి ఉండడం మాత్రమే కావడంతో ప్రజలకు సంబంధించి ఎక్కువ పనులు ఉండవు. దీంతో సిబ్బంది పరిమిత సంఖ్యలో ఉంటే సరిపోతుంది. అయితే ప్రస్తుత పరిస్థితి అందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. ఖమ్మం ఏటీడీవో కార్యాలయంలో ఏ టి డి ఓ తో పాటు ఒక జూనియర్ అసిస్టెంట్, ఒక అటెండర్ ఉండగా, ఇటీవల కాలంలో వివిధ కారణాల చేత మరో ఇద్దరికి డిప్యూటేషన్ కల్పించారు. ఫలితంగా ఆ కార్యాలయంలో సిబ్బంది సంఖ్య ఏటీడీవో కాకుండా నలుగురికి చేరుకుంది. ఇద్దరు సిబ్బంది ఉంటే సరిపోయే కార్యాలయానికి నలుగురు ఉద్యోగులు పనిచేయడం ఆ శాఖ పరిపాలన తీరును తెలియజేస్తుంది.

ఇక వైరా ఎ టి డి ఓ కార్యాలయంలో ఏటీడీవో తో పాటు ఇద్దరు నాలుగో తరగతి సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ ఇటీవల ఒక వసతి గృహ సంక్షేమ అధికారిని డిప్యూటేషన్ ఇవ్వడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. అసలు వసతి గృహ సిబ్బంది పనిచేయాల్సింది వసతిలో. ఈ శాఖలో ఏటీడీవో కార్యాలయంలో ఆ వసతి గృహ సంక్షేమ అధికారి ఎందుకు పనిచేస్తున్నాడో ఎవరికీ అంతుచిక్కని ప్రశ్న. వీరికి ఐటిడిఓ పిఓ డిప్యూటేషన్లు ఇస్తున్నట్లు ప్రచారం ఉంది. అదే నిజమైతే పీవోను సైతం తప్పుదారి పట్టిస్తున్న జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న ఆ ఉద్యోగులు ఎవరో గిరిజన అభివృద్ధి శాఖకు చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఐటిడిఓ పిఓ, జిల్లా కలెక్టర్ దృష్టి సారించి జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ పనితీరును చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో ఆ శాఖ రానున్న రోజుల్లో మరింత అబాసుపాలయ్యే అవకాశం లేకపోలేదు.

**ఐటీడీఏ పీవో డిప్యూటేషన్ ఇచ్చారు..**

**విజయలక్ష్మి, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి, ఖమ్మం**

ఖమ్మం, వైరా ఏటీడీవో కార్యాలయాల్లో డిప్యుటేషన్ పై ఉద్యోగులు పనిచేస్తున్న మాట వాస్తవమే. అయితే వారికి డిప్యూటేషన్ఇచ్చింది మాత్రం ఐటీడీఏ పీవోనే.

## డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు పెంచాలి



4 పేజీలో

## కాంగ్రెసు పార్టీలో చేరిన టీక్యాతండ సర్పంచ్

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సామెల్



## కర్ల రాజేష్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేసిన కలెక్టర్ తేజస్ నందలాల్

4 పేజీలో

## ప్రజా భద్రత గాలికి..
# కాంట్రాక్టర్ కాసుల వేట!

○మాడుగులపల్లిలో మట్టి పునాదులు
○ రూ. 14.70 కోట్ల ప్రాజెక్టులో ఇసుక మాయం
○కనిపిస్తున్న డస్ట్ కుప్పలు
○ మౌనంగా ఉన్న అధికారులు
○ మాడుగులపల్లి మండల ప్రజల ఆగ్రహం



2లో..

# ఆమెదే జోరు





○మహిళలే మహారాణులు
○కలిసి వస్తున్న రిజర్వేషన్లు
○మధిర మున్సిపాలిటీ లో చక్రం తిప్పుతున్న మహిళలు

**మధిర, ఫిబ్రవరి 23 (జనంసాక్షి):** మధిర మున్సిపాలిటీలో మహిళలలే మహారాణులుగా చక్రం తిప్పుతున్నారు. మహిళలు రాజకీయంగా ఎదిగేందుకు స్థానిక సంస్థలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించారు. కానీ మహిళలు తాము ఎవరికి తక్కువ కాము అన్న రీతిలో రిజర్వేషన్ కి మించి అదనంగా కౌన్సిలర్లుగా గెలుస్తున్నారు. దీంతో మున్సిపల్ పాలకవర్గంలో మహిళలు కీలకం అవుతున్నారు. 2020 మున్సిపల్ ఎన్నికల్లో 22 స్థానాల్లో

మిగతా 2లో

# ఆమెదే జోరు

మహిళలకు11 స్థానాలు కేటాయించి నప్పటికి 22లో 15 మంది మహిళలు కౌన్సిలర్లు గా గెలిచారు. ఈ దఫా ఎన్నికల్లో సైతం 12 మంది మహిళలు కౌన్సిలర్లు గా గెలుపొందారు. 2013లో ఏర్పడిన మధిర నగర పంచాయతీకి 2014లో జరిగిన నగర పంచాయతీకి తొలి చైర్ పర్సన్ పదవి ఎస్సీ మహిళకు కేటాయించడంతో మొండి తోక నాగరాణి చైర్ పర్సన్ గా పనిచేశారు. నగర పంచాయతీగా ఉన్న మధిర మున్సి పాలిటీగా అప్ గ్రేడ్ అయింది. 2020లో మధిర మున్సిపల్ ఎన్నికల్లో మరో సారి ఎస్సి మహిళకు కేటాయించడంతో మొండితోక లత చైర్ పర్సన్ గా ఎన్నిక య్యారు. ఈసారి జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి చైర్ పర్సన్ పదవి జనరల్ మహిళలకు కేటాయించడంతో సామినేని సుజాత చైర్ పర్సన్ గా ఎన్నిక య్యారు. ఏదైమైనప్పటి మధిర మున్సిపాలిటీ లో వరుసగా మూడు సార్లు మహిళలకు రిజర్వేషన్లు కలిసి రావడం వారి అదృష్టంగా బావిస్తుండగా, నిత్యం రాజకీయ కార్యక్రమాలలో బిజీగా తిరుగుతూ, ఆర్థిక భారం మోస్తున్న మగ మహారాజులకు కుర్చీ ఎక్కే అవకాశం రావడం లేదు.

ఇది ఇలా ఉండగా మధిర మున్సిపాలిటీగా ఏర్పడక ముందు మధిర మేజర్ గ్రామ పంచాయతీ గా ఉంది. అప్పుడు కూడా మేజర్ పంచా యతీ బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో మధిర మేజర్ పంచాయతీకి చివర సర్పంచ్గా వాసంశెట్టి లక్ష్మి ప్రియ ఉన్నారు. 15 సంవత్సరాలుగా మహిళల పాలనలో ఉన్న మధిర మరో ఐదు సంవ త్స రాలు మహిళల పాలన కొనసాగటం విశేషం. మధిర మున్సిపాలిటీకి చైర్ పర్సన్ గా ఇప్పటివరకు పనిచేసిన మహిళలు ఉన్నత చదివి రాజకీయాల్లోకి రావడం మరో విశేషం. మొత్తం మీద నియోజక వర్గం కేంద్రంగా ఉన్న మధిరను 15 సంవత్స రాలుగామహిళారాణులుపాలన చేస్తున్నారు.

# ప్రజా భద్రత గాలికి.. కాంట్రాక్టర్ కాసుల వేట!

**మాడుగులపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23 జనంసాక్షి :**
నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాల పనుల్లో నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది సుమారు రూ. 14.70 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించినా, నిర్మాణాల్లో కనీస నాణ్యత పాటించడం లేదు భవన నిర్మాణానికి అత్యంత కీలకమైన ఇసుకను వాడకుండా కేవలం డస్ట్ (రాతి పొడి) తోనే పనులు కానిచ్చేస్తుండటం స్థానికంగా కలకలం రేపుతోంది

**ఫోటోలే నిదర్శనం**

నిర్మాణ ప్రాంగణంలో ఇసుక కుప్పలకు బదులు, భారీ ఎత్తున పోసి ఉన్న డస్ట్ కుప్పలే దీనికి ప్రత్యక్ష నిదర్శనం ఇసుక వాడాల్సిన చోట తక్కువ ధరకు దొరికే డస్ట్ను వాడుతూ, కాంట్రాక్టర్లు కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని అడ్డగోలుగా వెనకేసుకుంటున్నారని స్థానికులు ఫోటోలతో సహా నిలదీస్తున్నారు. డస్ట్తో నిర్మించే భవనాలు గట్టిదనం కోల్పోయి, ఏ క్షణమైనా కూలిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం

**అవినీతి డస్ట్ కొడుతోంది**

ఇంత భారీ నిధులు మంజూరైతే, కనీసం ఇసుక కూడా వాడరా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు అధికారుల అండదండలతోనే కాంట్రాక్టర్ ఈ సాహసానికి ఒడిగట్టారని,పర్యవేక్షించాల్సిన ఇంజనీర్లు ఏసీ గదులకే పరిమితమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

వెంటనే ఈ నిర్మాణ పనులపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలి డస్ట్ వాడుతున్న కాంట్రాక్టర్ను బ్లాక్ లిస్ట్లో పెట్టాలి లేనిపక్షంలో మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం.

# అంగరంగ వైభవంగా అంకమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



**కల్లూరు ఫిబ్రవరి 23 (జనంసాక్షి)**
కల్లూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రం పుల్లయ్య బంజర రహదారి సమీపాన గల శ్రీ అంకమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు యాదవ సామాజికవర్గం ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి . ఈ సందర్భంగా అర్చకులు నర్సింగోజు శివనాథ చారి, అఖిల్ శర్మ వేదమంత్రాలతో సన్నాయి మేళం తో సాంప్రదాయబద్ధంగా అంకమ్మ తల్లి అమ్మవారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు, విశేష హోమాలు నిర్వహించారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన ఎనుముల రుక్మిణి రాము యాదవ్, ఎనుముల కోటేశ్వరరావు, ఎనుముల రామయ్య , దంపతులు పిట్టలపై కూర్చొని ప్రత్యేక పూజలు , విశేష హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ అంకమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజాదేవి, కల్లూరు మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి , కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, బొల్లం రామారావు, కౌన్సిలర్ గుండ్ల పుల్లారావు, తదితరులతో కలిసి పాల్గొనిఅమ్మవారినిదర్శించుకున్నారు. గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకుల ఆశీర్వాదం తీసుకున్నారు. వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న భక్తులను ఆప్యాయంగా పలకరిస్తూ అంకమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ నిర్వాహ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు మహిళలు పాల్గొన్నారు.




# బెండాలపాడులో ఉచిత కంటి వైద్య శిబిరం

**చంద్రుగొండ,ఫిబ్రవరి 23( జనం సాక్షి):**
చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ బొర్రా లలిత భద్రాద్రి జిల్లా దిశ కమిటీ సభ్యులు బొర్రా సురేష్ ఆధ్వర్యంలో ఖమ్మం శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారు బెండలపాడు పంచాయతీ పరిధిలోని కళ్ళ సమస్యతో బాధపడుతున్న వారికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పొరలు ఉన్న వారికి ఉచిత ఆపరేషన్ కూడా చేస్తామని తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రోహిత్ కుమార్ వార్డు మెంబర్స్ ఒరుసు రామకృష్ణ బట్టి రామారావు తేజావత్తు బాబు అజ్మీర రాధ గ్రామ పెద్దలు బండి రాము పద్దం సోములు కురసం వెంకులు తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ కార్యక్రమంతో రహదారి భద్రతపై చైతన్యం



**అశ్వారావుపేట. ఫిబ్రవరి 23 (జనంసాక్షి):**
ప్రతి కుటుంబం సురక్షితంగా ఇంటికి చేరుకోవడమే అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎస్సై అఖిల తెలిపారు. అశ్వారావు పేట మున్సిపాలిటీలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ ఫేజ్?2 కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల్లో భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, బస్టాండ్ సెంటర్, విద్యాసంస్థల సమీప ప్రాంతాలు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే కూడళ్ల వద్ద ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. వాహనాలను ఆపి రైడర్లు, పిలియన్ రైడర్లకు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదాల సమయంలో తలకు గాయాలు ప్రాణాపాయానికి దారితీసే అవకాశం ఎక్కువగా ఉంటుందని, హెల్మెట్ ధరించడం ద్వారా తీవ్ర గాయాలను నివారించవచ్చని తెలిపారు. రైడర్ మాత్రమే కాకుండా వెనుక కూర్చున్నవారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై అఖిల స్పష్టం చేశారు. నాలుగు సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించడం చట్టబద్ధ బాధ్యత అని గుర్తు చేశారు. అధిక వేగం, మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. యువత బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలని, తన ప్రాణంతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. ఐఎస్ఐ మార్క్ ఉన్న నాణ్యమైన హెల్మెట్లను మాత్రమే ఉపయోగించాలని సూచిస్తూ, హెల్మెట్ను సరైన విధంగా ధరించే విధానాన్ని ప్రదర్శించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి హెచ్చరికలు జారీ చేసి, వెంటనే హెల్మెట్ ధరింపజేశారు. అవగాహన అనంతరం కూడా నిర్లక్ష్యం కొనసాగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కంటే అన్నదానం మిన్న



**చెరుకూరు నాగార్జున, కాంగ్రెస్ నాయకులు**

**మధిర ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :** అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని జిల్లా కాంగ్రెస్ నాయకులు చెరుకూరు నాగార్జున అన్నారు. రిటైర్డ్ ఉద్యోగి తుమ్మలపల్లి పుల్లయ్య జ్ఞాపకార్థం ఆయన కుమార్తె అల్లుడు పాగి పార్వతి బాలస్వామి ఆర్థిక సహకారంతో సోమవారం వినాయకుడి గుడి వద్ద ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చెరుకూరు నాగార్జున మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకు దాతల సహకారంతో వినాయకుడి గుడి వద్ద నిరంతరం అన్నదానాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. వినాయకుడి గుడి మాజీ చైర్మన్, అన్నదాన నిర్వాహకులు కోనా జగదీష్ మాట్లాడుతూ వివాహ వార్షికోత్సవాలు, పుట్టినరోజులు సందర్భంగా అనేకమంది దాతలు వినాయకుడి గుడి వద్ద పేదల కోసం అన్నదానాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్నదానాలకు ఆర్థిక సహాయం అందజేసిన దాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వినాయకుడి గుడి వద్ద అన్నదానం చేసే దాతలు 7981652195, 9848455832 నెంబర్లో సంప్రదించవలసినదిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పాగి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేసి వార్డు అభివృద్ధికి కృషి చేయాలి : బర్రె పూజిత- జహంగీర్

**భువనగిరి, ఫిబ్రవరి 23 (జనంసాక్షి)**

భువనగిరి మున్సిపల్ పట్టణంలో 23వ వార్డును ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఆదర్శ వార్డుగా తీర్చుదిద్దుతాం. వార్డు అధికారులతో 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత మున్సిపల్ పట్టణ పరిధిలోని వార్డు ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం మున్సిపల్ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి వార్డు ఆఫీసర్ అనిల్ నాయక్, మహిళా సంఘాలు ఆర్పీలు, వాటర్ సప్లై సిబ్బంది, సానిటేషన్ సిబ్బంది జవాన్, స్ట్రీట్ లైట్ల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా వార్డులో ఎన్ని స్ట్రీట్ లైట్లు ఉన్నాయి, ఐమాక్స్ లైట్లు ఎన్ని ఉన్నాయి, వార్డులో ఉన్న మురికి కాలువల పునర్నిర్మాణము, సిసి రోడ్ పునర్నిర్మాణం, ప్రజలకు వాటర్ సప్లై లో ఎలాంటి అంతరాయం లేకుండా చూడడంతో పాటు 22 సంఘాల్లో ఐదు రెగ్యులర్ మహిళా సంఘాలకు మ్యాచింగ్ గ్రాంట్ రావడం జరిగింది, మిగిలిన 17 సంఘాలకు మ్యాచింగ్ గ్రాంట్ రాణి సంఘాలకు వచ్చే విధంగా మీ వంతు ప్రయత్నం చేయాలని అన్నారు, అలాగే వార్డులో ఉన్న సమస్యలు ఇతర పనుల విషయం లో ఆయా విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి అధికారులు సమన్వ యంతో పని చేసి వార్డు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. 23వ వార్డు అభివృద్ధి విషయంలో రాజీ లేదని, గుర్తించి అధికారులు ముందుకు సాగాలన్నారు. సమస్యలు లేకుండా వార్డును అభివృద్ధి చేసే విషయంలో అధికారులు ముందుండి ఆదర్శవంతమైన వార్డుగా తీర్చుదిద్దేందుకు కృషి చేయాలని కోరారు.అధికారులు వార్డు ఆఫీసర్ అనిల్ నాయక్, సుదర్శనం మంజుల, బొట్టు రాదా, నీటి సరఫరా సిబ్బంది, సానిటేషన్ ఇంచార్జ్ జవాన్ బర్రె శ్రీధర్, వార్డు పెద్దలు బండారు రవి వర్ధన్, ఐలాపురం బాబు, దర్గాయి దేవేందర్, పోకల నాగరాజు, కదారి అనిల్, గాయపాక వెంకటేష్, బర్రె క్రాంతి, పెంబర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.





## పసికందు ను తొక్కిచంపిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి

**నాగర్ కర్నూల్ (జనంసాక్షి):**

ఈ రోజు పెద్దూర మండల కేంద్రంలో నాగర్ కర్నూల్ చాకలి కులం కు చెందిన 2 నెలల పసి బిడ్డను తొక్కి చంపిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.ఈ సంద ర్భంగా పలువురు బీసి,నాయకులు మాట్లాడుతూ పునరా వృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెద్దూర మం డల రజక అధ్యక్షుడు పూర శేకర్,3 వార్డు సభ్యుడు బొడ్డు వెంకట్,పూరసైదులు, వాసువేణి, బాలు, పూర్ణయ్య, మల్లి, వెంకన్న,లింగయ్య,ఎల్లేష్,మురళి,నరహరి పాల్గొన్నారు.



## 26వ వార్డులో దళితుల స్మశాన భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్‌కు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ వినతి

**భువనగిరి పట్టణం, ఫిబ్రవరి 23 (జనంసాక్షి)**

భువనగిరి పట్టణంలోని 26వ వార్డు బహార్‌పేటలో దళితులకు కేటాయించిన స్మశాన భూమిని కొందరు ఆక్రమించి ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని (సిపిఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సర్వే నంబర్ 804లో ఉన్న ప్రభుత్వ దళితుల స్మశాన స్థలంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. గతంలో సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన పోరాటం ఫలితంగా 2014లో సంబంధిత భూమిని అధికారులు ద్వారా సర్వే చేయించి, అది ప్రభుత్వ దళితుల స్మశాన భూమేనని నిర్ధారించి బౌండరీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్మశాన వాటికగా గుర్తిస్తూ ప్రభుత్వం బోర్డులు కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.అయితే ఇటీవల ఆ బోర్డులను తొలగించి, హౌసింగ్ బోర్డు సమీపంలోని భూమిని కొందరు ఆక్రమించి ఇళ్ల నిర్మాణం ప్రారంభించారని ఆరోపించారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి, సంబంధిత అధికారులను పిలిపించి అక్రమాలను తొలగించాలని ఆదేశించినట్లు తెలిపారు.ఆక్రమణలపై తక్షణ చర్యలు తీసుకోవా లని, లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని అనురాధ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కార్యవర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, వనం రాజు, బర్ల వెంకటేష్, వోల్దాస్ అంజయ్య, వల్దాస్ వెంకటేష్, చింతల శివ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లాలో చిన్నారి మృతి బాధ్యులపై మర్డర్ కేస్ నమోదు చేయాలి : బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ

**నేరేడుచర్ల( జనంసాక్షి ) :**



నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామం లో మూడు రోజుల క్రితం టికెట్ లేకుండా గుడిలోకి ప్రవేశించిన కారణంగా రెండు నెలల పసిబిడ్డని కాలుతో తన్ని చంపన ఘటనకు నిరసనగా. నేరేడుచర్ల చౌరస్తా నందు కోవొత్తులతో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ,చాకలి కులస్తులు ఐన గణేష్, చంద్రకళ,మౌనిక ల పై అదే గ్రామ సర్పంచ్ తుకారాంరెడ్డి,సతీష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి,మధు అధికార పార్టీ వర్గం అంతా రాయలేని భాషతో బూతులు తిడుతూ దురహంకారంతో అతి కిరాతకంగా భయంకరంగా వారిపై దాడి చేశారని, రెండు నెలల పసిబిడ్డని కాలుతో తన్ని చంపారు. ఈ దురహంకార సంఘటనను బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే నిందితులపై మర్డర్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ,కలెక్టర్ వెంటనే బాధితులకు భద్రత కల్పించాలి వారికి తగు నష్టపరిహారం చెల్లించాలి, వారికి వైద్యం చేయించాలని,ముఖ్యమంత్రి జిల్లా లో జరిగినందుకు వెంటనే జోక్యం కల్పించుకొని నిందితులపై చర్యలకు ఆదేశించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ నాయకులు అవిరెండ్ల నాగేంద్ర బాబు, పల్లెపంగు నాగరాజు, రజక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కొమరాజు లక్ష్మయ్య, లాయర్ విశ్వనాథం, తకెళ్ల నాగార్జున, రజక సంఘం నాయకులు నాగమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## జిపి వర్కర్స్ సిఐటి అనుబంధ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**గరిడేపల్లి, ఫిబ్రవరి 23 (జనం సాక్షి):**



జిపి వర్కర్స్ సిఐటి అనుబంధ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక నిన్న అప్పన్నపేట గ్రామంలో జిపి వర్కర్ యూనియన్ మండల మహాసభ రావుల వెంకన్న అధ్యక్షతన జరిగినది. నూతన కమిటీ అధ్యక్షులుగా కొండా సైదులు, ప్రధాన కార్యదర్శిగా అమరవరపు శ్రావణ్ కుమార్ ను ఎన్నుకున్నట్లు సిఐటియు జిల్లా నాయకులు యాకూబ్ తెలిపారు. మొత్తం ఎనిమిది మందితో కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## సాంకేతిక విద్య ద్వారా ఉన్నత ఉద్యోగ అవకాశాలు

**సూర్యాపేట (జనంసాక్షి):** సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ హైదరాబాద్ ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా పాలిసెట్ – 2026 కన్వీనర్, ప్రభుత్వ సాంకేతిక మహిళ విద్యా కళాశాల సూర్యాపేట ప్రిన్సిపల్ సుజాత ఆధ్వర్యంలో ఆ కళాశాల సిబ్బంది పాలిసెట్ ప్రాధాన్యతను వివరిస్తూ ఉద్యోగ అవకాశాల కల్పన గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ, కస్తూరిబా గాంధీ, గురుకుల , మోడల్ స్కూల్ లలోని విద్యార్థులకు పాలిసెట్ ద్వారా విద్యా, ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. సూర్యాపేటలోని తమ కళాశాల యందు ఉచిత పాలిసెట్ కోచింగ్ సదుపాయం కలదన్నారు.కళాశాల యందు నాలుగు బ్రాంచ్ ఉన్నట్లు తెలిపారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, ల్యాండ్ స్కేప్ డిజైనింగ్ కోర్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పాలిసెట్ ఎంట్రన్స్ ద్వారా ప్రతి కోర్సు యందు 60 మంది విద్యార్థినులకు ఎలాంటి రుసుము లేకుండా పాలిసెట్ ఎంట్రన్స్ ద్వారా ఉచిత ప్రవేశం, హాస్టల్ సదుపాయం కలదని తెలిపారు.పాలిటెక్నిక్ విద్య ద్వారా బంగారు భవిష్యత్తును నిర్మించుకోవచ్చని కళాశాల ప్రిన్సిపల్ సుజాత తెలిపారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

- బంజారా భవన్‌లో ఉత్సాహభరిత వేడుకలు
- గిరిజన సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబాటు
- ఎంపీ రఘువీరారెడ్డి ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డి

**హాలియా, ఫిబ్రవరి 23 జనంసాక్షి:**



సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో హాలియాలోని బంజారా భవన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘువీరా రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా వారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శి అని కొనియాడారు. ఆయన బోధనలు నేటి తరానికి ఆదర్శప్రాయమని, సమాజంలో ఐక్యత భావం, నైతిక విలువల పెంపుకు ఆయన చూపిన మార్గం శాశ్వత దీప్తిగా నిలిచిందని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు పెద్దపీట వేసిందని వారు స్పష్టం చేశారు. తండాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధుల కేటాయింపు, తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తింపు, మౌలిక వసతుల కల్పన వంటి కార్యక్రమాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రత్యేక ఉత్సవాలకు ప్రోత్సాహం అందిస్తున్నామని వెల్లడించారు.అంతకుముందు హాలియా కేంద్రం నుంచి బంజారా సంప్రదాయాల నడుమ భారీ ఊరేగింపు నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో యువతులు, యువకులు పాల్గొని బంజారా భోసం వరకు ఊరేగింపును ఘనంగా కొనసాగించారు. భక్తిగీతాలు, డోలు వాయిద్యాల మధ్య జయంతి వేడుకలు ఉత్సాహంగా సాగాయి.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కర్నాటి లింగారెడ్డి, రామచంద్రనాయక్, బాబురావు నాయక్, బాలాజీ నాయక్, భగవాన్ నాయక్, బిక్షా నాయక్, రవి నాయక్, సక్రు నాయక్, పాండు నాయక్, ప్రసాద్ నాయక్ తదితరులు, వివిధ గ్రామాల బంజారా సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జనంసాక్షి

# డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు పెంచాలి

❑ ఎడిషన్ సెంటర్లకు నాలుగుకార్డుల విధానం సరికాదు ❑ గతంలో మాదిరి అందరికీ కార్డులు ఇవ్వాలి ❑ డెస్క్ జర్నలిస్టుల మధ్య అంతరాలు సృష్టించే చర్యలను ఖండిస్తున్నాం ❑ కలెక్టర్ అనుదీప్ కు వినతి..

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ



**ఖమ్మం టౌన్ (జనంసాక్షి)**
డెస్క్ జర్నలిస్టులకు గతంలో మాదిరి అందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, డెస్క్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్ టీ) ఖమ్మం జిల్లా అడ్ హక్ కమిటీ కార్యదర్శి కేతిరెడ్డి అచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం చేసే చర్యలను ఖండించాలని కోరారు. డీజేఎఫ్ టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టికి వినతి పత్రం సమర్పించారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. దీనికి ముందు డీ జే ఎఫ్ టీ తో కలిసి, టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. కలెక్టరేట్ గేటు ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు.

**డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం చేయొద్దు..**
డెస్క్ జర్నలిస్టుల అక్రెడిటేషన్ల సంఖ్య భారీగా తగ్గించి అన్యాయం చేయొద్దని ఖదీర్, శ్రీనివాసరెడ్డి, అచ్చిరెడ్డి కోరారు. జీవో 252 ద్వారా అక్రిడిటేషన్లను పెంచుతున్నట్టే పెంచుతూ.. రకరకాల కొర్రీలు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిలో భాగంగానే డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల కుదించటాన్ని తీవ్ర అన్యాయంగా పరిగణిస్తున్నామని తెలిపారు. డెస్క్ జర్నలిస్టుల మధ్య అంతరాలు సృష్టించే విధంగా అక్రిడిటేషన్ల కార్డుల కేటాయింపులు ఉండటం సమంజసం కాదన్నారు. ఇటువంటి చర్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. గతంలో ప్రతి జిల్లా (33 జిల్లాలు)కు ఐదుగురికి, ఎడిషన్ జర్నలిస్టులందరికీ అడ్రెడిటేషన్ కార్డులు వచ్చాయని తెలిపారు. ఇప్పుడు, కేవలం ఎడిషన్ సెంటర్ కు నాలుగు అక్రిడిటేషన్లు మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టడం దారుణమన్నారు. ఈ నిబంధన వల్ల చాలామంది డెస్క్ జర్నలిస్టులు అక్రెడిటేషన్లకు దూరం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టులు ఎడిషన్ కేంద్రాల్లోనే పనిచేసినా ఏ జిల్లాకు ఆ జిల్లా డెస్కులు వేరువేరుగా ఉంటాయని, ప్రతి జిల్లాకు ఒక ఇన్చార్జితో పాటు సలుగురికి పైగా సబ్ ఎడిటర్లు ఉంటారని చెప్పారు. ఒక్కో ఎడిషన్లో మూడు నుంచి ఆరు జిల్లాలున్నాయని వాటికి అనుగుణంగా అక్రిడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో ప్రకారం ఎడిషన్ కు నాలుగు కార్డులే ఇస్తే కనీసం ఆ జిల్లాల ఇన్చార్జిలకు కూడా అక్రెడిటేషన్లు వచ్చే పరిస్థితి లేదని అన్నారు. అక్రిడిటేషన్ లు లేని కారణంగా డెస్క్ జర్నలిస్టులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యే ప్రమాదం ఉందని, విధులు ముగించుకొని అర్ధరాత్రి ఇండ్లకు చేరే డెస్క్ జర్నలిస్టులకు ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉంటుందో తెలియని పరిస్థితి ఉందని, అలాంటప్పుడు వారికి అక్రిడిటేషన్లు లేకపోతే రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. రకరకాల కొర్రీలతో అక్రిడిటేషన్లు కుదించటం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎలాంటి కొర్రీలు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఫయాజ్, గణేష్, టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు తురగ రాఘవేంద్ర మూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎన్. మధుశ్రీ, జానీపాష, నూకల రామచంద్రమూర్తి, డీజేఎఫ్ టీ నాయకులు వీసారపు అంజయ్య, బంకా వెంకటేశ్వర్లు, ఉపేంద్ర, ప్రసాద్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు చింతకాని ప్రసాద్, అర్షద్, గోపీ, షకీల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడో వార్డ్‌ను అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుతాం

○3వార్డ్ కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్ర శేఖర్

○25వార్డ్ కౌన్సిలర్, 3వార్డ్ కోఆర్డినేటర్ కోతి సంపత్ రెడ్డి



**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
మున్సిపల్ పరిధిలోని మూడో వార్డును అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుతామని 3వార్డ్ కౌన్సిలర్ సులువ నాగలక్ష్మిచంద్ర శేఖర్, 25వార్డ్ కౌన్సిలర్, 3వార్డ్ కోఆర్డినేటర్ కోతి సంపత్ రెడ్డి లు అన్నారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడో వార్డ్ ఎన్జీవోస్ కాలనీ, గణేష్ నగర్ లకు సంబంధించిన వీధిలైట్లను మున్సిపల్ సిబ్బందితో రిపేర్ చేపించాము. మున్సిపల్ సిబ్బంది ఎన్నికల విధులలో ఉండడం వలన వీధిలైట్ల విషయంలో కొంత జాప్యత జరిగింది. రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో ఎన్జీవోస్ కాలనీ, గణేష్ నగర్, చైతన్య కాలనీకి సంబంధించిన పూర్తిస్థాయి మూడవ వార్డు లైట్లు అన్నిటిని రిపేరు చేయిస్తామని, డ్రైనేజీ, నూతన సిసి రోడ్ల ఏర్పాటు చేసి, సీసీ కెమెరాల సంఖ్య మరింత పెంచుతామన్నారు. మూడో వార్డును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డ్ కౌన్సిలర్ నాగలక్ష్మి చంద్రశేఖర్, 25వ వార్డ్ కౌన్సిలర్, మూడో వార్డ్ కోఆర్డినేటర్ కోతిసంపత్ రెడ్డి, 11వ వార్డ్ కౌన్సిలర్ పులిచింతల వెంకట్ రెడ్డి, సులువ భవాని, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పసిబిడ్డ హత్య ఘటనలో నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

○అగ్రకుల దురహంకారానికి బలైన రెండు నెలల శిశువు ○ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలి ○నిందితులను కాపాడుతున్నారంటూ పోలీసులపై ఆరోపణ ○చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం ○కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ



**భువనగిరి, ఫిబ్రవరి 23 (జనంసాక్షి)**
కేవీపీఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను కాలితో తన్ని హత్య చేసిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కన్నిరెడ్డి తదితరులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కిందతో పాటు హత్య కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 79 సంవత్సరాల తరువాత కూడా దళిత, గిరిజన, మైనార్టీ, బడుగు బలహీన వర్గాలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, సామాజిక బహిష్కరణలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కులవ్యవస్థతో సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టడం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకుని నిందితులను అరెస్టు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ జిల్లా నాయకులు బర్రె సుదర్శన్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, కెవిపిఎ జిల్లా కమిటీ సభ్యులు పల్లె పాటి మా అత్తయ్య,ఎస్సీ ఎస్టీ రిటైర్డ్ ఉద్యోగాల సంఘం జిల్లా నాయకులు నల్ల కృష్ణ సామాజిక సంఘాల నాయకులు బొల్లెపల్లి అశోక్, కొండమడుగు రవి, అంబేద్కర్ సంఘం యువజన నాయకులు అన్న పట్ల రమణ, దుబ్బ ప్రదీప్, గౌలి కర్ విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం..

సర్పంచ్ నన్నెపంగ కమలమ్మ సైదులు

దూపహాడ్ లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ కమలమ్మ..

**పెన్ పహాడ్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :**
పేదోడి సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని దూపహాడ్ గ్రామ సర్పంచ్ నన్నెపంగ కమలమ్మ సైదులు అన్నారు. సోమవారం గ్రామానికి చెందిన మేకల రజిత మధుసూదన్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అట్టి ఇంటి నిర్మాణానికి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఆర్తి కేశవులు, మాజీ జడ్పీటీసీ పిన్నని కోటేశ్వరరావు లతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మొదటి విడతగా 21 అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. రెండో విడతలో గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు అయ్యేటట్లు చూస్తానని ఆమె పేర్కొన్నారు..రేవంత్ రెడ్డి ప్రభుత్వం వల్లనే పేదల ముఖాలలో ఆనందం కనిపిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆర్తి నరేష్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మేకల మధు సూదన్,నాయకులు దొంగరి సైదులు,బిట్టు వీరయ్య,పబ్బతి చంద్రం,పిన్నని సైదులు,బొలిశెట్టి సైదులు,గోపగాని శ్రీనివాస్,ఉపేందర్,గుగ్గిళ్ళ సాంసన్, మాతంగి ప్రవీణ్,చింతమల రవి, మేకల నాగేష్,గుగ్గిళ్ల ఏడుకొండలు, పిచ్చయ్య,నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి పనిని సమగ్రవంతంగా కొనసాగించాలి

వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు డిమాండ్

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 23:(జనంసాక్షి)**
ఎటువంటి ఆంక్షలు లేకుండా ఉపాధి హామీ పథకాన్ని సమగ్రవంతంగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఆరెకోడు గ్రామంలో ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రదేశాలను సోమవారం వ్యకాస ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీల సమస్యలపై యర్రా శ్రీనివాసరావు మాట్లాడారు. వామపక్షాల కృషితో 2005లో ఏర్పడిన ఉపాధి హామీ చట్టాన్ని 2014 వరకు పకడ్బందీగా అమలు చేశారని,2014 లో బిజెపి అధికారం చేపట్టిన దగ్గర నుంచి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ అనేక కుట్రలు పన్నాడని విమర్శించారు. గ్రామాల్లో పేదల కడుపు నింపడం ఇష్టం లేని మోడీ ఉపాధి పథకాన్ని లేకుండా చేసేందుకు అనేక కుట్రలు పన్నుతున్నాడని విమర్శించారు. పేదల పొట్టలు కొట్టి,పెద్దల జేబులు నింపడమే బిజెపి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వీబీజీ రాంజీ పేరుతో అడ్డదారిలో బిల్లు తీసుకువచ్చి పేరు మార్చడం మంచి పద్ధతి కాదన్నారు. పాత పేరునే కొనసాగించి ఉపాధి హామీ పథకానికి నిధులు భారీగా కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూలీలందరూ ఏకమై బిజెపి ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో గద్దె దించుతారని హెచ్చరించారు. రాబోయేది ఎండాకాలం కావున పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కొలతలతో సంబంధం లేకుండా రోజుకు గౌరవ వేతనం 600 రూపాయలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, నాయకులు సిలివేరు సత్యనారాయణ,మల్లెల వీరయ్య,నాగేశ్వరరావు,అరేంపుల చుక్కమ్మ,కొంపెల్లి మహేష్,అరేంపుల వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పలుకుటుంబాలకు పరామర్శలు

## కల్లూరు మండలం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విస్తృత పర్యటన






**కల్లూరు ఫిబ్రవరి 23(జనంసాక్షి)**
రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కల్లూరు మండలంలోని పలు గ్రామాలలో సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమాల్లో, పలు కుటుంబాల పరామర్శల్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.కల్లూరు మండలం తెలగారం గ్రామానికి చెందిన నీలం సత్యవాణి రామారావు దంపతుల నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. –తాళ్లూరి వెంకటాపురం గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోటకూరి శేషగిరిరావు అనారోగ్యంతో బాధపడుతున్న సమాచారం తెలుసుకొని గ్రామానికి చేరుకొని శేషగిరిరావు ను పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నకోరుకొండి గ్రామానికి చెందిన కీ"శే"లు చింతమల ప్రకాశం ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు కీ"శే"లు గుజ్జు రామనాథం దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదిరాజు అన్నమరాజు తండ్రి గ్రామ మాజీ సర్పంచ్ జగన్నాధ రావు ఇటీవల మృతి చెందారు. దీంతో సమాచారం తెలుసుకున్న డాక్టర్ మట్టా దయానంద్ అన్నవరాజు గృహానికి చేరుకొని జగన్నాథరాజు చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయా గ్రామాల జరిగిన కార్యక్రమాల్లో కల్లూరు ఏఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరవత్ మోహన్ నాయక్, సి డి సి చైర్మన్ కస్తాల నరేంద్ర. పెద్ద కోరుకొండ గ్రామ సర్పంచ్ దేవరపు నాగమణి సత్యనారాయణ, మండలం కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, పొట్రూ అర్జునరావు, తోటకూర శేషగిరిరావు, మర్సకట్ల బాలశౌరి, కొండపల్లి శ్రీమన్నారాయణ, మచ్చ వెంకటేశ్వరరావు, చిన్నాల వెంకటేశ్వరరావు, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఘనంగా సైన్స్ ఎక్స్ పో



**ఖమ్మం, (జనంసాక్షి ):**
జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎన్ సి ఎస్ సి కోఆర్డినేటర్ ఎనుముల వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అనేక రకాలైన ప్రాజెక్టు నమూనాలను తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు. సహజ నీటి శుద్ధి పద్ధతులు, కృత్రిమ అవయవాల నిర్మాణం, కృత్రిమ డ్రోన్ నిర్మాణం, త్రీడీ హాలో గ్రామ్స్, స్మార్ట్ వీల్ చైర్, వ్యవసాయ వ్యర్థాల నుంచి బయో ఇంధన తయారీ, రోబోటిక్ ఇంజనీరింగ్ టెక్నిక్స్, ఆమ్లక్షారాల గుర్తింపు, ఆహార పదార్థాల కల్తీ నివారణ , రక్త గ్రూపుల నిర్ధారణ, షుగర్ పరీక్ష విధానం,శరీర అవయవాల పనితీరును తెలిపే మోడల్స్, ఇంకా అనేక రకాలైన జీవనమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ సర్ సివి రామన్ భౌతిక శాస్త్రానికి చేసిన సేవకు గాను వారు పొందిన నోబెల్ బహుమతి ద్వారా ప్రపంచానికి భారతీయ శాస్త్రవేత్తల యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారని ఇప్పుడున్న ఆధునిక వైద్య శాస్త్రానికి సర్ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ అనేటువంటిది ఎంతో ఉపయోగపడుతుందని రోగనిర్ధారణ పరీక్షల్లో దీని పాత్ర గొప్పదని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం మానవుని యొక్క జీవనమని, మనిషి జీవితంలోని ప్రతి క్షణం ప్రతి విషయము, విజ్ఞాన శాస్త్రముతో ముడిపడి ఉన్నదని విద్యార్థులు ప్రతి విషయాన్ని ఎందుకు? ఏమిటి? ఎలా? అనే పరిశోధనాత్మక ధోరణిలో నేర్చు కోవాలని అన్నారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మాట ఇస్తే తప్పదు

## సర్పంచ్ వెంకట్ పాపిరెడ్డి

**వలిగొండ, ఫిబ్రవరి 23 (జనంసాక్షి )**
మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కుంభ వెంకట్ పాపిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాలాభిషేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాట కట్టుబడి సబ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, గౌరవ సలహాదారులు చిలుగూరి సత్తిరెడ్డి, బత్తిని సహదేవ్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న, వార్డు మెంబర్ బత్తిని నాగేష్ గౌడ్, పంజాల రమేష్, కదిరేని స్వామి, మల్ల వెంకటేశం, ఎక్కల దేవి శ్రీనివాస్, కొండూరు నీలమ్మ, బిటి పాముల పుష్ప, కొండూరు శ్రీరాములు, సత్తయ్య, కన్నెకంటి శ్రీనివాసచారి, ఎదురుగట్ల యాదగిరి, చిన్న యాదగిరి, సందయ్య, లక్ష్మయ్య, సుంకి కృష్ణమూర్తి, సుంకి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల మన్ననలు పొందేలా ఉత్తమ సేవలు

**సూర్యాపేట(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని విద్యా నగర్ లో రామలింగేశ్వర టాకీస్ సమీపంలో న్యూ ఫేమస్ ఎలక్ట్రికల్ డ్రై క్లీన్స్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మొగిలి అశోక్ మాట్లాడుతూ డ్రై క్లీనింగ్, చీరల పాలిషింగ్ అండ్ రోలింగ్, స్టెయిన్ రిమూవల్ తమ ప్రత్యేకతలని తెలిపారు. అన్ని రకాల దుస్తులకు డ్రై వాష్ తోపాటు పట్టు వస్త్రాలకు డ్రై క్లీనింగ్ సేవలు అందించనున్నట్లు తెలిపారు.వేగవంతమైన సేవలతోపాటు డోర్ డెలివరీ సౌకర్యం కలదన్నారు.వినియోగదారుల మన్ననలు పొందేలా ఉత్తమ సేవలను అందిస్తామన్నారు. తాము అందించే సేవలను పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మొగిలి రేఖభార్గవి,మొగిలి దుర్గమ్మ, రాములు, నగిరి సుదర్శన్, నాగరాజు, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక అంశాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

## ○రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ పట్ల చైతన్యవంతం చేయాలి-జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రమాదాలలో ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో సాయి గౌతమి జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి హాజరై రోడ్డు భద్రత పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదం సంభవించడం అంటే ఒక కుటుంబం రోడ్డు పాలవడమేనని,ఇలాంటి సంఘటనలు నిత్యం అనేకం చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే అవగాహన, ముందస్తు జాగ్రత్తలే మార్గమని తెలిపారు. విద్యార్థి దశ నుండే సామాజిక అంశాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల విద్యార్థులు అంబా సిడర్స్ గా ఉండి తల్లిదండ్రులను చుట్టుపక్కల ఉన్న ప్రజలను, పెద్దవారిని, నిరక్షరాస్యులను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఉన్నదని గుర్తు చేశారు. పిల్లలు వాహనాలు నడపకూడదని తెలిపారు, తల్లిదండ్రులు, పెద్దలు హెల్మెట్ ఉపయోగించేలా వారికి తెలియపరచాలన్నారు. విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ పట్టుదలతో కృషి చేయాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని కోరారు. అనంతరం టౌన్ సీఐ వెంకటయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి ప్రమాదాల నిర్మూలనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, టూ టౌన్ ఎస్ఐ శివతేజ, సిబ్బంది ఎండీ అప్సర్, సొంద్ పాషా, వసీం బాబా, రాజశేఖర్, విజయ్,లింగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.






## అరైవ్ అలైవ్ కార్యక్రమంతో రహదారి భద్రతపై చైతన్యం

**దమ్మపేట ఫిబ్రవరి 23 (జనంసాక్షి):** దమ్మపేట పోలీసు శాఖ,అశ్వరావుపేట సీఐ నాగరాజు రెడ్డి ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ ఫేజ్?2 కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల్లో భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించారు. మందలపల్లి ప్రధాన రహదారిపై వాహనాలను ఆపి రైడర్లు,పిలియన్ రైడర్లకు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదాల సమయంలో తలకు గాయాలు ప్రాణాపాయానికి దారితీసే అవకాశం ఎక్కువగా ఉంటుందని,హెల్మెట్ ధరించడం ద్వారా తీవ్ర గాయాలను నివారించవచ్చని తెలిపారు. కేవలం రైడర్ కు మాత్రమే కాకుండా వెనుక కూర్చున్నవారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సిఐ నాగరాజు రెడ్డి స్పష్టం చేశారు. అధిక వేగం,మొబైల్ ఫోన్ వినియోగం,మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. యువత బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలని, తన ప్రాణంతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. అవగాహన అనంతరం కూడా నిర్లక్ష్యం కొనసాగితే చట్టపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట పోలీసు సిబ్బంది,గ్రామ ప్రజలు, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్యశిబిరం

### సీఐ చరమందరాజు



**హుజూర్‌నగర్, (జనంసాక్షి) :** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 25 న హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్ లో అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలోని లైసెన్స్ డ్రైవర్లకు ఉచితంగా కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ చరమందరాజు తెలిపారు. సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని సిమెంట్ పరిశ్రమల ట్రాన్స్ పోర్ట్, లారీ అసోసియేషన్, ఆటో డ్రైవర్లు, స్కూల్ బస్, క్యాబ్ డ్రైవర్లుకు, ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన సీనియర్ కంటి వైద్య నిపుణులతో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమగు వారికి ఉచితంగా మందులు, కళ్ళ అద్దాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ కే.నరసింహ, కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి లు హాజరు కానున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని సీఐ చరమందరాజు కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐ మోహన్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా..

**కోదాడ, ఫిబ్రవరి 23 (జనంసాక్షి):** కోదాడ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా భారీ మెజార్టీతో విజయం సాధించిన ఉమా అంజన్ గౌడ్‌ను కోదాడ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియ జేశారు.. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ, అంజన్ గౌడ్ జర్నలిస్టుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పోరాడిన వ్యక్తి అని ప్రశంసించారు. అదే స్ఫూర్తితో ఉమా అంజన్ గౌడ్ కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా జర్నలిస్టుల సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

భవిష్యత్తులో రాజకీయాల్లో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని పారదర్శక పాలన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు నారప రాజు హరికిషన్, బంకా వెంకటరత్నం, వంగవీటి శ్రీనివాసరావు,కోట రాంబాబు, బాదేరాము, కొలిచలం నరేష్, పగడాలవాసు, బండి శ్రీను,జూలూరి బసవయ్య, సైదులు, శివ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో లారి డ్రైవర్లకు అవగాహన సదస్సు

### బాధ్యతగా డ్రైవింగ్ చేయాలి

### సింగరేణి జిఎం, సిఐ ముత్తు లింగయ్య

**పెనుబల్లి, ఫిబ్రవరి 23 (జనంసాక్షి)** తమ సంస్థ నుండి బొగ్గు రవాణా చేస్తున్న లారీ డ్రైవర్లు సామాజిక స్పృహతో బాధ్యతాయుతంగా రవాణా చేయాలని సింగరేణి జిఎం శ్రీనివాసరావు డ్రైవర్లకు సూచించారు. సోమవారం పెనుబల్లిలోని బొగ్గు టిప్పర్ల యాజమాన్యం ఆధ్వర్యంలో డ్రైవర్లకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. సింగరేణి జిఎం శ్రీనివాసరావు, సత్తుపల్లిరూరల్ సీఐ ముత్తిలింగయ్య మాట్లాడుతూ బొగ్గు లారీని బొగ్గు టిప్పర్ రవాణా చేసే సమయంలో డ్రైవర్లు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సెల్ఫోన్ వాడకం పూర్తిగ నిలుపుదల చేయాలన్నారు. రోడ్డు ప్రమాదం సంభవిస్తే ప్రమాదానికి గురైన వ్యక్తి మరణిస్తే కుటుంబంతోపాటు, సంబంధిత వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ కూడా చట్టపరంగా శిక్ష అనుభవించక తప్పదని అన్నారు. లంకపల్లి, లంకా సాగర్ క్రాస్ రోడ్, పెనుబల్లి బైపాస్ లింకు రోడ్ సమీపంలో ఎక్కువగా ప్రజలు రోడ్డు దాటుతుంటారని అది గమనించి డ్రైవర్లు వాహన వేగం తగ్గించి ప్రమాదాలను నివారించవచ్చు అని సూచించారు. లారీ ఓనర్స్ విజయ్ కుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, బొర్రా కోటేశ్వరరావు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి బీమా రూపంలో ఆర్థిక భరోసా

### మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా బ్యాంక్ బీమా చెక్కు పంపిణీ

**చండూరు, ఫిబ్రవరి 23 (జనంసాక్షి)** ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన పేద కుటుంబానికి బీమా రూపంలో ఆర్థిక భరోసా లభించింది. చండూరు పట్టణానికి చెందిన మేగవత్ భాస్కర్ అనే వ్యక్తి, 2025లో జరిగిన ఒక రోడ్డు ప్రమాదం లో మరణించారు. ఆయన పోచంపల్లి బ్యాంకు ఖాతాదారుడు కావడం మరియు బ్యాంకు నిబంధనల ప్రకారం బీమా సౌకర్యం ఉండటంతో, బ్యాంక్ నుండి లభించిన రూ. 1 లక్ష బీమా సొమ్మును బాధితుడి కుటుంబానికి అందజేశారు. చండూరు మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై, మృతుడు భాస్కర్ భార్య శాంతికి రూ. 1,00,000/- విలువ గల బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ..కుటుంబ పెద్దను కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబానికి, ఈ బీమా సొమ్ము కొంత మేర ఉపశమనం మరియు ఆసరా కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలు కలిగి ఉండి, ప్రభుత్వం లేదా బ్యాంకులు అందించే బీమా పథకాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బ్యాంకు అధికారులు మరియు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నర్సరీ పనులు పరిశీలన



**నూతనకల్ ఫిబ్రవరి 23 ( జనంసాక్షి)** ఉపాధి పనులలో భాగంగా బక్కహేమ్లా తండా నర్సరీని సోమవారం ఎంపీడీవో సునీత పరిశీలించి తనిఖీ చేయడం జరిగింది మట్టితో బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి అయినందున సీడ్స్ నింపడం కూడా వేగవంతం చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు కృష్ణా నాయక్, పంచాయతీ కార్యదర్శి గడ్డమీద శ్రీనాథ్, ఉప సర్పంచ్ గూగులోతు సురేందర్ నాయక్, మన్యా నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అధిక ధరకు అమ్మితే : చట్టరీత్య చర్యలు ఏవో అంజనీ దేవి



**వలిగొండ, ఫిబ్రవరి 23 ( జనంసాక్షి)** మండలంలోని అరూరు గ్రామ పరిధిలోని న్యూ వరుణ్ ట్రేడర్స్ ఎరువులు దుకాణంలో యూరియా అధిక ధరకు అమ్ముతున్నా రని ఫిర్యాదు తెలిసిన వెంటనే మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి సంబంధిత దుకాణం వద్దకు చేరుకొని రైతులతో మాట్లాడి, యూరియా అమ్మకపు ధర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దుకాణం యజమానికి మాట్లాడి యూరియా అధిక ధరకు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆరూరు ఏఈఓ రమేష్, రైతులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తాను

- రాష్ట్ర వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య..
- మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లను పెరక సంఘం ఆధ్వర్యంలో సన్మానం..



**నేరేడుచర్ల (జనంసాక్షి) :** నూతనంగా మున్సిపల్ బాధ్యతలు చేపట్టిన చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డిని, వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి 13వ వార్డు కౌన్సిలర్ బొలిశెట్టి లక్ష్మయ్య లను నేరేడుచర్ల పెరక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘన సన్మానం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పాల్గొన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో దివ్యాంగుల సంక్షేమానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పెరక సంఘం సమిష్టి కృషితో 13 వ వార్డు విజయం లభించిందని చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి అన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో నేరేడుచర్ల పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందామని 13వ వార్డుపై ప్రత్యేక దృష్టి తో సిసి రోడ్లు డ్రైనేజీలు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేద్దామని జాన్ పహాడ్ రోడ్డు మొదలు వెంకట్రామ థియేటర్ లైన్ నుండి హుజూర్నగర్ రోడ్డు రామాలయం వరకు మంచి రోడ్డు నిర్మించుకుందామని చెప్పారు. అనంతరం చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి13వ వార్డు కౌన్సిలర్ బొలిశెట్టి లక్ష్మయ్య నాల్గవ వార్డు కౌన్సిలర్ కొనతం మంజుల ను పూలమాలతో శాలువాలు కప్పి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెరక సంఘ అధ్యక్షుడు కీత భద్రయ్య కాంగ్రెస్ నాయకులు జి న్నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాలకవీడు మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్ నిగిడాల సైదులు వనపర్తి శ్రీనివాస్ జనార్ధన్ జానయ్య జగన్నాథ చారి కీత కనకయ్య దొంగరి వెంకటేశ్వర్లు ప్లాట్ల సత్యనారాయణ మల్లేశ్వరరావు ధనియాకుల లక్ష్మీనారాయణ మల్లేపల్లి సైదులు శ్రీనివాస్ రెడ్డి బ్యాంక్ సైదులు గుంటూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు



# కర్ల రాజేష్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేసిన కలెక్టర్ తేజస్ నందలాల్

**కోదాడ టౌన్ ఫిబ్రవరి 23 ( జనంసాక్షి )**

కర్ల రాజేష్ కుటుంబానికి ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో చేయూత అందిస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ హామీ ఇచ్చారు.రాజేష్ తల్లి లలితమ్మను కలెక్టర్ కోదాడలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి,ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగానికి సంబంధించిన నియామక పత్రం కూడా సిద్ధమైందని,మరో రెండు మూడు రోజుల్లోనే లలితమ్మకు నియామక పత్రాన్ని కూడా అందజేయనున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వం నుంచి అన్ని రకాల బెనిఫిట్స్ ను ఆ కుటుంబానికి వర్తింపజేసి,అన్ని విధాలా అండగా ఉంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ఆర్డిఓ సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి, తహసిల్దార్ వాజీద్ అలీ,యాతాకుల రాజన్న మాదిగ,ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా కన్వీనర్, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు,ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ,ములకలపల్లి రవి మాదిగ,పిడమర్తి చిన్న వెంకట్రావు, లంజపల్లి శ్రీను, ఆకారపు కొండలు,సిరి పంగి లింగస్వామి,ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు కర్ల శివ,కర్ల కమల్,తదితరులు పాల్గొన్నారు.

# కస్తాలలో ఘనంగా కీ.శే. బొమ్మరబోయిన మల్లయ్య 5వ వర్ధంతి

### జ్ఞాపకార్థం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు

**చండూరు, ఫిబ్రవరి 23 (జనంసాక్షి)**

నల్గొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామంలో కీర్తిశేషులు బొమ్మరబోయిన మల్లయ్య 5వ వర్ధంతి సందర్భంగా సోమవారం భారీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మల్లయ్య కుటుంబ సభ్యులు, సమాచార హక్కు పరిరక్షణ సమితి మరియు ఎలక్షన్ వాచ్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో, నార్కట్పల్లి కామినేని ఆసుపత్రి సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మల్లయ్య సతీమణి బొమ్మరబోయిన జయమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మరియు ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మ రబోయిన కేశవులు ముదిరాజ్ మాట్లాడుతూ ఫ్లోరోసిస్ ప్రభావిత ప్రాంతమైన కస్తాల మరియు పరిసర గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో మల్లయ్య జ్ఞాపకార్థం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మెగా శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణులు రోగులకు పరీక్షలు నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్, కంటి వైద్యం, ఎముకల వ్యాధులు, దంత వైద్యం, నరాల వ్యాధులు మరియు గుండె సంబంధిత పరీక్షలు.ఉచిత సేవలు: రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. శిబిరంలో పరీక్షించుకున్న వారిలో ఎవరికైనా మెరుగైన చికిత్స అవసరమైతే, నార్కట్పల్లిలోని కామినేని ఆసుపత్రిలో తదుపరి వైద్యం అందిస్తామని నిర్వాహకులు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తోకల వెంకన్న, మండల విద్యాధికారి



సుధాకరరెడ్డి, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డా. గణశ్యామ్ పాల్గొన్నారు. అలాగే ఎం.జి. యూ ఎన్.ఎస్.ఎస్, ఎన్.సీ.సీ కో-ఆర్డినేటర్లు డా. మారం వెంకటరమణారెడ్డి, డా. మ్యాచెందర్, డా. రాజు, డా. ప్రవీణ్ మరియు కామినేని వైద్యులు డా. విష్ణుప్రియ, డా. మురళి, ప్రొఫెసర్ డా. శ్రీనివాస్, ప్రొఫెసర్ జ్యోతి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.మల్లయ్య కుటుంబ సభ్యులు బొమ్మరబోయిన సైదులు, నాగార్జున, రమేష్, రాజు మరియు పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమం సజావుగా సాగేలా పర్యవేక్షించారు. ఈ శిబిరానికి గ్రామస్థుల నుండి విశేష స్పందన లభించింది.

# కాంగ్రెసు పార్టీలో చేరిన టీక్యాతండ సర్పంచ్

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సామెల్

**నూతనకల్ ఫిబ్రవరి 23( జనంసాక్షి)**

తిరుమలగిరి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నూతనకల్ మండలం టిక్యా తండా గ్రామ సర్పంచ్ లావుడ్యా జ్యోతి సుధాకర్ నాయక్ 100 మంది కార్యకర్తలతో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను టీక్యాతండా గ్రామ ప్రజలు ఆదరించి గెలిపించినందుకు గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడం కోసం ఎమ్మెల్యే హామీ మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితుడినై రానున్న రోజులలో టీక్యాతండా గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని సర్పంచి జ్యోతి సుధాకర్ నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, డిసిసి కార్యదర్శి గుగులోతు కృష్ణా నాయక్,గ్రామ శాఖ అధ్యక్షుడు లావుడ్యా లవకుశ, ఉప సర్పంచ్ రమావతి చిన్ని నాగు నాయక్, వార్డు సభ్యులు ఉపేందర్, భాస్కర్, రాఘవ, చాంప్ల,రంజిత్, రామకోటి, గుగులోతు రవి నాయక్, నీలమ్మ, గాంధీ, సురేష్, శ్రీధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధిని కలిగి ఉండాలి

### సర్పంచ్ ధారావత్ కవిత రవీందర్ నాయక్

**పెన్ పహాడ్ ఫిబ్రవరి 23 (జనం సాక్షి) :**



స్వయం ఉపాధిలో భాగంగా యువత మరో మంచి ముందడుగు వేయడం భవిష్యత్ కి పునాది వేసుకోవడమేనని సర్పంచ్ ధారావత్ కవిత రవీందర్ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని న్యూ బంజారాహిల్స్ తండ గ్రామంలో గ్రామానికి చెందిన ధారావత్ పీక్లా బుల్లి చిన్న కుమారుడు ఉన్నత చదువు చదువుకొని కూడా ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి కోసం స్వశక్తితో నాయక్ రెస్టారెంట్ అండ్ కూల్ డ్రింక్స్ దుకాణాన్ని ఏర్పాటు చేసుకోగా ఈ రెస్టారెంట్ ను సోమవారం ప్రారంభించి మాట్లాడారు గ్రామ అభివృద్ధి కోసం యువత చేసే ప్రతి చిన్న వ్యాపారాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు శివ నాయక్, మాజీ ఎంపిటిసి నునావత్ రమేష్ నాయక్, గరిడేపల్లి మండల ఏఈఓ మనోజ్, వార్డ్ సభ్యులు సక్రు నాయక్, నాయకులు దారావత్ కిషన్ నాయక్,హరికృష్ణ, ధారావత్ బాలు,సోమ్లా, కిమ్యా, హుస్సేన్, సామ్య, తేజస్, సైదా, జయమ్మ, వెంకన్న, బద్రు, సైదా, తదితరులు పాల్గొన్నారు...

# పాములపాడులో డ్రైనేజీ కబ్జా అధికారుల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారం

- మురుగుకూపంలో మునిగిపోతున్న గ్రామం పట్టించుకోని పంచాయతీ అధికారులు
- కలెక్టరేట్ మెట్లెక్కిన పాములపాడు గ్రామస్తుల ఆవేదన

**మాడుగులపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23 జనంసాక్షి:** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పాములపాడు గ్రామంలో ఆక్రమణ దారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి ప్రభుత్వ భూమిని, ప్రజా అవసరాల కోసం ఉన్న డ్రైనేజీ కాలువలను సైతం కబ్జా చేసి సొంత ఆస్తులుగా మార్చుకుంటున్న దుస్థితి నెలకొంది కొందరు స్వార్థపరుల కబ్జా పర్వంతో గ్రామం మురుగుకూపంగా మారుతున్నా, స్థానిక పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అక్రమ నిర్మాణాలతో మురుగు బందీ**

గ్రామస్తుల కథనం ప్రకారం పాములపాడులోని ప్రధాన మురుగు కాలువలను కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఆక్రమించి, వాటిపై శాశ్వత నిర్మాణాలు చేపట్టారు దీంతో మురుగు నీరు వెళ్లే దారి లేక రోడ్లపైనే ప్రవహిస్తోంది. చివరకు వర్షం వస్తే ఆ మురికి నీరంతా ఇళ్లలోకి చేరుతోందని, కనీసం నడవడానికి కూడా వీల్లేకుండా తయారైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై గతంలో పంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్నా, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి వారు ఆక్రమణదారులను కాపాడుతున్నారని ఆరోపిస్తున్నారు.

**రోగాల ముప్పు పొంచి ఉన్నా పట్టదా**

కాలువలు మూసుకుపోవడంతో నిలిచిపోయిన మురుగు నీటి వల్ల గ్రామంలో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి ఇప్పటికే పలువురు చిన్నారులు, వృద్ధులు సీజనల్ వ్యాధుల బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నా అధికారులు కదలకపోవడం శోచనీయం పారిశుధ్యం పడకేసినా పట్టించుకోని అధికార యంత్రాంగం పై గ్రామస్తులు మండిపడుతున్నారు.

**కలెక్టరేట్ మెట్లెక్కిన బాధితులు**

స్థానిక అధికారులపై నమ్మకం కోల్పోయిన పాములపాడు గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టరేట్‌కు భారీగా చేరుకున్నారు ప్రజావాణిలో తమ గోడును వెళ్లబోసుకున్నారు కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకొని, డ్రైనేజీ



కాలువలను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు మా ప్రాణాలు పోయాక స్పందిస్తారా అంటూ గ్రామస్తులు అధికారులను నిలదీశారు వెంటనే విచారణ జరిపి కబ్జాలను తొలగించకపోతే ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

# అత్యాచారం చేసిన వ్యక్తికి 20 ఏళ్ల జైలు

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 22 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- మైనర్, మానసిక రోగిపై అత్యాచారం చేసిన ఓ వ్యక్తికి 20 ఏళ్ల కఠినకారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (ఫోక్సో స్పెషల్ సెషన్స్ జడ్జి) ఎస్.సరిత సోమవారం తీర్పు ఇచ్చారు. ఈ కేసుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఇడి రంగా 2019 మార్చి 19న ఇచ్చిన ఫిర్యాదులో తన తమ్ముడు ఇడి భాస్కర్, మరదలు అరుణలు మరణించిన కారణంగా వారి మైనర్ పిల్లలను (కుమారుడు, కుమార్తె) తన వద్దే ఉంచుకుని మంచిచెడులు చూసుకుంటున్నారని తన తమ్ముడి కుమార్తె మైనర్, మానసిక రోగి అని 19.03.2019న ఇంటి నుంచి నగదు, బంగారు ఆభరణాలతో పాటు సెల్ఫోన్ తీసుకుని వెళ్లిందని, బంధువులకు సమాచారం ఇచ్చినా ఆచూకీ దొరకలేదని చెప్పగా అప్పటి బూర్గంపహాడ్ స్టేషన్ హెడ్కానిస్టేబుల్ నాగయ్య కేసు నమోదు చేశారు. అప్పటి డీఎస్పీ జి.మధుసూదన్రావు దర్యాప్తులో తను మూడు వారాల గర్భవతి అని ఖమ్మం కోర్టుకు నివేదించగా అప్పటి మొదటి అదనపు జిల్లా జడ్జ్ వి.భాలబాస్కర్ 2019 జూన్ 11న ప్రెగ్నెన్సీని తీసివేయాలన్న అనుమతి ప్రకారం ఆ మైనర్ ప్రెగ్నెన్సీని తీసివేశారు. దర్యాప్తులో బూర్గంపహాడ్ మండలం సారపాక గాంధీనగర్కు చెందిన నూనావత్ నవీన్ ఈ అత్యాచారానికి పాల్పడినట్లు దర్యాప్తు ఆధారంగా అతనిపై అప్పటి పాల్వంచ డీఎస్పీ కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. కోర్టులో 13 మంది సాక్షులను విచారించి వాదోపవాదాల అనంతరం నూనావత్ నవీన్ పై నేరం రుజువు కావడంతో ఈ మేరకు పోక్సో యాక్టు ప్రకారం 20 ఏళ్ల కఠినకారాగార శిక్ష, రూ.5వేల జరిమానా, భారత శిక్షాస్మృతి 336 ప్రకారం 10 ఏళ్ల జైలుశిక్షతో పాటు రూ.5వేలు జరిమానా, చెల్లించాలని, లేనిపక్షంలో ఆరునెలల కారాగారశిక్ష, రెండు శిక్షలు ఏకకాలంలో అనుభవించాలని తీర్పు ఇచ్చారు. ఈ కేసులో అప్పటి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి ప్రాసిక్యూషన్ నిర్వహించగా కోర్టు నోడల్ ఆఫీసర్ డి.రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ వీరభద్రం, కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఎండీ అక్రమ్ లు సహకరించారు.

# మున్సిపల్ విజయంలో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకం

**సూర్యాపేట(జనంసాక్షి):**
ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు విజయం సాధించడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అధ్యక్షతన జరిగిన యూత్ జిల్లా స్థాయి విస్తృత సమావేశంకు వారు ముఖ్యఅతిథులుగా హాజరై యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్, జిల్లా ఇన్చార్జీలు వేలిమినేటి సురేష్, రమ్యకృష్ణతో కలిసి మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో మాదిరిగా రానున్న రోజుల్లో జరిగే ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు పని చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ నాయకులకు అండగా ఉంటూ ఎన్ని విధాలుగా సహాయా సహకారాలు అందిస్తామని చెప్పారు. జిల్లా యూత్ కాంగ్రెస్ బలోపేతంపై



చర్చించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేధితలక్షాదిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జవహర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రావ్యరెడ్డి, సోషల్ మీడియా ఇన్ చార్జీ నవీన్ చారి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కుమార్, విజయ భాస్కర్, నియోజకవర్గాల అధ్యక్షులు కోరుకొప్పుల నరేష్, అబ్దుల్ అజీం, జావిద్ బేగ్, కుక్కడపు మహేష్, వినయ్, పవన్, సుధీర్, వివిధ మండాల అధ్యక్షులు అశోక్, అనీల్, సాయి, ఎల్లేష్, గణేష్, సందీప్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మార్గం ఆదర్శనీయం..

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ (ఫిబ్రవరి24) జనం సాక్షి:**
గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ చూపిన మార్గం ఆదర్శనీయమని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం సంత సేవాలాల్ 287వ జయంతి సందర్భంగా మిర్యాలగూడలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ల తో కలిసి పాల్గొనడం జరిగింది. ఎంపీడీవో కార్యాలయం నుండి ప్రారంభమై బంజారా భవన్ వరకు సాగిన జయంతి యాత్రలో నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిమంది గిరిజనులు సాంప్రదాయ దుస్తులు ధరించి ర్యాలీలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని,ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు నియోజకవర్గం గిరిజన సోదరులకు అందరికీ అందేలా కృషి చేయడమే మా లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ×మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి× సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ నియోజకవర్గంలోని గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు, సర్పంచులు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

## ○ ఆర్గానిక్ మిర్చి పంటను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 22 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- అర్హత కలిగిన నిరుపేద లబ్దిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, లబ్దిదారులు త్వరితగతిన వాటిని నిర్మించుకుని సొంతింటి కలను సాకారం చేసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని నకిరిపేటలో ఆయన నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్దిదారురాలు కుటుంబంతో కలిసి గృహప్రవేశం చేశారు. గ్రామానికి చెందిన లబ్దిదారురాలు నందిని ఇంటిని ఆయన సర్పంచ్ నాగమణితో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, ఇందిరమ్మ రాజ్యంలో సొంతిటి కలను నెరవేర్చడం ప్రధాన బాధ్యతని గుర్తుచేశారు. అనంతరం మండల పరిధిలోని లక్ష్మీపురంలో ఆర్గానిక్(సేంద్రీయ) మిర్చి సాగుచేస్తున్న యారం లక్ష్మిరెడ్డి మిర్చి తోటను ఎమ్మెల్యే నాయకులతో కలిసి సందర్శించారు. మిర్చి సాగు ఏ విధంగా చేపట్టారో .. ఏమేం వాడారో రైతును అడిగి తెలుసుకుని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి రైతు సేంద్రీయ సాగును





చేపట్టి అధిక లాభాలు సాధించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేను రైతు యారం లక్ష్మిరెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, భజన సతీష్, ప్రసాద్, బాదం రమేష్ రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, యడమకంటి సుధాకర్రెడ్డి, అశోక్ రెడ్డి, రహీమ్ ఖాన్, దునుకు రాము, సుశాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం..

## సర్పంచ్ నన్నెపంగ కమలమ్మ సైదులు

### దూపహాడ్ లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ కమలమ్మ..

**పెన్ పహాడ్, ఫిబ్రవరి 23 (జనం సాక్షి) :**
పేదోడి సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని దూపహాడ్ గ్రామ సర్పంచ్ నన్నెపంగ కమలమ్మ సైదులు అన్నారు. సోమవారం గ్రామానికి చెందిన మేకల రజిత మధుసూదన్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అట్టి ఇంటి నిర్మాణానికి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఆర్తి కేశవులు,మాజీ జడ్పీటీసీ పిన్నని కోటేశ్వరరావు లతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మొదటి విడతగా 21 అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు.రెండో విడతలో గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు అయ్యేటట్లు చూస్తానని ఆమె పేర్కొన్నారు.పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పార్టీ గ్రామంలో ఒక్కరికి కూడా ఇండ్లు ఇవ్వలేదని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి పేదలను ఇంకా పేదలుగా మార్చారని



అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం వల్లనే పేదల ముఖాలలో ఆనందం కనిపిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆర్తి నరేష్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మేకల మధు సూదన్,నాయకులు దొంగరి సైదులు,బిట్టు వీరయ్య,పబ్బతి చంద్రం,పిన్నని సైదులు,బొలిశెట్టి సైదులు,గోపగాని శ్రీనివాస్,ఉపేందర్,గుగ్గిళ్ళ సాంసన్, మాతంగి ప్రవీణ్,చింతమల రవి, మేకల నాగేష్,గుగ్గిళ్ల ఏడుకొండలు, పిచ్చయ్య, నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# వల్లపుదాసు కృష్ణ ఆధ్వర్యంలో పేదలకు ఆర్థిక సహాయం

## -19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
పట్టణంలోని 19వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న వల్లపుదాసు కోటయ్య, బత్తిని వెంకయ్య లను టీమ్ 19 బృందం సభ్యులతో కలిసి కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ సోమవారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేసి, కుటుంబ సభ్యులకు కొండంత భరోసాను కల్పించారు. క్లిష్ట



సమయంలో ఇలాంటి సహాయం అందించడం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ?ఈ కార్యక్రమంలో సయ్యద్ రఫీ, సైదా మేస్త్రి, మీరా, అలీ, బాబా, సలీం, షఫీ, పవన్, పొనుగుపాటి సత్యమయ్య, ఇమ్రాన్, సమీర్, నాగూల్ మీరా, టీమ్ 19 కార్యకర్తలు పాల్గొన్నారు.